క్లుప్తంగా

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న గోద శ్రీరాములు

బొమ్మలరామారం : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మండలంలోని కాండ్ల కుంట తండాలో శుక్రవారం పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మండలంలో అధ్వానంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలన్నారు. అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన తండాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారయణ, మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్,తెలంగాణ రాష్ట్ర ప్రజా నాట్యమండలి కమిటీ సభ్యులు పిట్టల శంకర్, లావడ్యా బుజ్జి, ఎనగళ్ల రాజప్ప, పల్లపు మల్లేష్, తుమ్మల జయమ్మ, సాయిలు, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకార సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

రామన్నపేట : స్వర్ణకార సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని స్వర్ణకార సంఘం జిల్లా కోశాధికారి, మండల ఇన్‌చార్జ్ తంగళ్లపల్లి గిరిధరాచారి అన్నారు. శుక్రవారం రామన్నపేటలో జరిగిన స్వర్ణకారుల సంఘం మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 50ఏళ్లు పైబడిన స్వర్ణకారులకు పింఛన్ మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మండల అధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాన్జోజు శ్రీనివాసాచారి, శ్రీరామోజు నర్సింహా చారి, పాండురంగాచారి, ప్రభాకరాచారి, ఉదయ్‌కుమార్‌చారి, ఉపేంద్రాచారి, వెంకటాచారి, సైదులుచారి, రామక్రిష్ణాచారి, సంజయ్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గంగా పార్వతీ సమేత, శ్రీ బస్వలింగేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ధ్వజారోహణం, పుట్టబంగారం, రుద్రాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయకమిటీ చైర్మన్ ఏనుగు మహిపాల్ రెడ్డి, ధర్మకర్తలు వనం లక్ష్మణ్, కర్నాటి పురుషోత్తం, మహేశ్, నోముల యాదిరెడ్డి, మైసగోని మహేశ్, చంద్రయ్య, ప్రేమ్‌కుమార్, జింకల జయసూర్య పాల్గొన్నారు.

ఆదివాసీలపై దాడులు ఆపాలి

భువనగిరిటౌన్ : దండకారణ్యంలో ఆదివాసీలపై పారా మిలటరీ దళాలు చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీబావ వేదిక నాయకులు డిమాండ్. శుక్రవారం పట్టణ కేంద్రంలో బట్టు రాంచంద్రయ్య అధ్యక్షతన సంఘీబావ సదస్సు నిర్వహించారు. సమావేశంలో పౌర హక్కుల కన్వీనర్ గడ్డం లక్ష్మణ్, సామ మల్లారెడ్డి, కొండమడుగు నర్సింహ, ఏశాల అశోక్, దాసరి లక్ష్మయ్య, రవి, రామయ్య, రుద్రాక్షి దుర్గయ్య, గురువయ్య, యాదగిరి, సి.హెచ్. సుధాకర్, భద్రయ్య, హుస్సేన్, వెంకట్ యాదవ్, వెంకటయ్య, బాలయ్య, అబ్బన్న పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

భూదాన్‌పోచంపల్లి : క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మాజీ సర్పంచ్ బత్తుల శ్రీశైలంగౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దంతూర్ గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షురాలు బత్తుల మాధవి, గోరుకంటి రవీందర్, గంగాదారి మురళి, లింగస్వామి, శ్రీనివాస్, లక్ష్మణ్, విజయ్‌కుమార్, హరికృష్ణ, శివ పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

భువనగిరి : మండలంలోని అనంతారం గ్రామ పరిధిలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో ఐఐటీ, నీట్, సీవిల్స్‌కు సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ బి సూర్యనారాయణరెడ్డి, ఎంఏ రహీం, క్లబ్ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ప్రిన్సిపల్ స్వప్న, మాజీ అధ్యక్షుడు శెట్టి బాలయ్య యాదవ్, జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, బందారు శ్రీనివాస్‌రావు, ఆగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా చంద్రయ్య

రాజాపేట : మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఎర్రగోకుల చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మల్లేష్ యాదవ్‌కు సన్మానం

మోటకొండూర్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడిగా నియమితులైన సిరబోయిన మల్లేష్ యాదవ్‌ను శుక్రవారం కాంగ్రెస్ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, నవీన్‌రెడ్డి, చంద్రశేఖర్, బంగారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



రామన్నపేట : శాస్త్రవేత్తల చిత్రపటాలతో వెల్లంకి ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు



రాజాపేట : సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



బొమ్మలరామారం: సైన్స్ ఎగ్జిబిట్స్‌ను పరిశీలిస్తున్న మర్యాల జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం నిర్మలజ్యోతి

రామన్నపేట : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెల్లంకి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శాస్త్రవేత్తల చిత్రపటాలను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు టి.సురేందర్‌రెడ్డి, ఆర్.సుధారాణి, బి.యాదగిరి, కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, సైన్స్‌టీచర్లు శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, పారిజాత, ఉమామహేశ్వరి, ఘనీరాం, పి.మురళీ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని మక్తా అనంతారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ డేను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి , ప్రధానోపాధ్యాయులు రా మరాజు, ఉపాధ్యాయులు సుధర్మారెడ్డి, నాగయ్య, సంధ్యారాణి, గీత, హేమలత పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ.రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా ఎం.ప్రదీప్‌శర్మ, వైస్ చైర్మన్‌గా అండెం మౌనిక, కోశాధికారిగా ఎల్.ఉష, డైరెక్టర్లుగా పి.కిషోర్, బి.కావ్య, ఎ.సబిత, డీ.ఉమ, జె.బాలరాజు, సీ.హెచ్.నరేష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బి.రవీందర్‌రెడ్డి, కరస్పాండెంట్ బి.కవిత, ఉపాధ్యాయులు వసిమా, రవి, సాగరిక, రవీందర్‌రెడ్డి, అహ్మద్‌పాషా, నవీన్, సంపూర్ణ, లక్ష్మి, పూజ, స్వాతి, శారద, లావణ్య, సంతోష, అనిత పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో శుక్రవారం సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాంటెండెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపల్ పంజాల నర్సయ్య, వైస్ ప్రిన్సిపల్ కొమిరిశెట్టి అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి మెరిట్ సర్టిఫికేట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ మోపిదేవి సుబ్బారావు, ఆయా విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

గౌతమిస్కూల్‌లో..

పట్టణ కేంద్రంలోని గౌతమి హైస్కూల్‌లో శుక్రవారం జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రావుల జంగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండాల : గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, పాటలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గుండాల పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు జె.రామకృష్ణ రూ.10 వేల విలువ చేసే సైన్స్ పరికరాలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, గౌడుగు బాలరాజు, రామకృష్ణ, భాగ్యలక్ష్మి, కూరెళ్ల రవి, కృష్ణయ్య, ఉపేందర్‌రావు, నిజామ్, రాణి, కవిత, సీత, ఝాన్సీరాణి, కృష్ణవేణి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల, జలాల్‌పూర్ జెడ్పీ హై స్కూల్‌లలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్స్‌ను పరిశీలించారు. కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయురాలు పగిడిపల్లి నిర్మలజ్యోతి, ఉపాధ్యాయులు శ్రీకాంత్, శ్రీధర్, నాగజ్యోతి, ముఖిత్,స్వరూప రాణి,సుష్మ,సిద్దులు, రాజు, గోపాల్, సుజాత,రవీశ్వర్, శ్రీదేవి, ఇందిరా, మంజుల, శ్రీనివాస్,ఆశోక్, రాజ్ కుమార్,స్వామి, శ్రీశైలం, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, ముగ్గులు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి చందా రమేష్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సట్టు జయంత, వసంత పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలం మందనపల్లి లివింగ్ ట్రి డిస్కవరీ హైస్కూల్‌లో శుక్రవారం నేషనల్ సైన్స్ డేను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవరావు, కరుణ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ట్రినిటీ హైస్కూల్ చైర్మన్ కేపీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, గురుకుల ప్రిన్సిపల్ కె.సరోజమ్మ, లింగోజిగూడెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కెఆర్.మాధవరెడ్డి, బండి అనిల్‌రెడ్డి, చందన స్కూల్ ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి, చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్వేత, ఉపాధ్యాయులు తదితరు లు పాల్గొన్నారు.

పనితీరు మారకపోతే చర్యలు తప్పవు

- కలెక్టర్ హనుమంతరావు



మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

చౌటుప్పల్ : ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పనితీరు మారకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాజరుపట్టికను తనిఖీ చేశారు. సమయానికి వైద్యులు, సిబ్బంది హాజరుకాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసవాలకు సంబంధించిన రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఆస్పత్రి నుంచి అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అనంతరం పట్టణంలోని పలు కాలనీలలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలలో నీటి సమస్య ఉందని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. నీటి సమస్య ఉన్న కాలనీలకు ప్రతి మూడు రోజులకోసారి ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆయనవెంట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి, తహసీల్దార్ హరికృష్ణ, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ సతీష్, వైద్యులు అలివేలు, కా టంరాజు ఉన్నారు.

చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి

ఆలేరురూరల్ : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో నిర్వహించిన నేషనల్ సైన్స్‌డేలో పాల్గొని సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దూసరి మంజుల, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రంగయ్య, నరేంద్రస్వామి, సైదులు, సత్యనారాయణ శంకర్‌రెడ్డి, శ్రీధర్, మల్లేషం, స్వర్ణలత, సంస్థ నిర్వాహకులు కుంతావత్ కమలాకర్ భాస్కర్, పేరపు ఆనంద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం



పట్టువస్త్రాలు తీసుకుని వస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు

రామన్నపేట : మండలంలోని నిధానపల్లి మల్లన్న గుట్టపై కొలువైఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని శుక్రవారం తెల్లవారు జామున కనులపండువగా నిర్వహించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం రుద్ర చండీహవనం (యజ్ఞం)ను నిర్వహించారు. తాజా మాజీ సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. దేవాలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణశాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఉత్సవ కమిటీ చైర్మెన్ చల్ల భిక్షం యాదవ్, మాజీసర్పంచ్‌లు గుత్తా నర్సింహారెడ్డి, కొండ బుచ్చిబాబు, పీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, గంగుల వెంకటరాజిరెడ్డి, పూస బాలకిషన్, గోదాసు పృథ్వీరాజ్, ఉత్సవ కమిటీ సభ్యులు కోణతం నాగభూషణం, వలమల్ల మల్లయ్య, పోతగాని భాగ్యమ్మ, నారపాక రాజు, వర్కాల నరేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రామలింగేశ్వరస్వామి రథోత్సవం



భూదాన్‌పోచంపల్లి : స్వామివారి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



రామన్నపేట : సిరిపురంలో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నిర్వహించిన రథోత్సవంతో ముగిశాయి. పూలతో అలంకరించిన రథంలో స్వామివారిని ప్రతిష్ఠించి డప్పు వాయిద్యాలు, మహిళల కోలాటాలతో పురవీధుల గుండా ఊరేగించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు గడ్డం వెంకటేశం, పొట్టబత్తిని యాదగిరి, తాటి నర్సింహ తదితరులు రథోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కుడికాల భిక్షపతి, ఉపాధ్యక్షుడు చిక్క అశోక్, భావనారుషి, ప్రధానకార్యదర్శి పి. ధనుంజయ్య, సహాయ కార్యదర్శులు తంతరపల్లి యాదగిరి, పొట్టబత్తిని గిరి, కోశాధికారి భోగ శ్రీరాములు, ధర్మకర్తలు మల్లేశ్, కృష్ణ, జానకిరాములు, కొంగరి ఇస్తారి, భోగ నర్సింహ, జెట్ల దుర్గయ్య, లంగారు సాయి, నవీన్, కుక్క బాలయ్య, తిరుమలేశ్, యంబ లక్ష్మి, నల్ల నర్సమ్మ పాల్గొన్నారు.

సిరిపురంలో..

రామన్నపేట : మండలంలోని సిరిపురం శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు అనంతరం ప్రత్యేక రథంపై శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. మహిళలు కోలాటాలు, యువకులు నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాపోలు రమేష్, మాజీ ఎంపీటీసీలు రాపోలు నర్సింహ, బడుగు రమేష్, ధర్మకర్తలు సూదిని చంద్రారెడ్డి, బల్గూరి లింగస్వామి, మామిడి చందన, కొంగరి జంగయ్య, రాపోలు అమరేందర్, సంగిశెట్టి గణేష్, మామిడి పెంటయ్య, ఏలె కృష్ణ, కొంగరి వెంకటేశం, దంతూరి యాదగిరి, రాపోలు మనోజ్, నిమ్మల శ్రీను అర్చకుడు అప్పం పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

మహదేవ్‌పురంలో..

బీబీనగర్: మండలంలోని మహదేవ్‌పురం గ్రామంలోని ఉమా మహేశ్వర, వేణుగోపాల స్వామి ఆలయాల బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి రథోత్సవాన్ని నిర్వహించారు. వేడుకల్లో జెడ్పీ సీఈఓ శోభారాణి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ఈఓ వెంకటేశ్వర్లు, చైర్మన్ కృష్ణా రెడ్డి, ధర్మకర్తలు దండెం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

మోత్కూరు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని భువనగిరి ఆర్డీవో ఎం.కృష్ణారెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం సివిల్ సప్‌లై గోదాంను పరిశీలించారు. బియ్యం గోదాములో నిల్వ ఉన్న బియ్యం, సరఫరా, నాణ్యత, తూకాల పరిశీలన, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సేవ కేంద్రాల ద్వారా వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలనఅనరు. సకాలంలో ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యే విధంగా చూడాలని సూచించారు. దరఖాస్తులో ఏమైనా లోపాలు ఉంటే అర్జీదారులకు తక్షణమే తెలియజేయాలన్నారు. భూమి రికార్డుల నిర్వహణ, పట్టాదారు పాస్ పుస్తకాలు, వివిధ రకాల రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలను అంశాల వారీగా సమీక్షించారు. ఆయన వెంట తహసీల్దార్ డి.రాంప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్, సివిల్ సప్‌లై గోదాం ఇన్‌చార్జ్ లాయాక్‌అలీ, గోదాం ఆపరేటర్ బాలాజిత్, రెవెన్యూ, గిర్దవార్‌లు దాసరి శ్రీనివాస్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మేరు కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

భువనగిరి : మేరు కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అర్బన్‌కాలనీలో మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు కూర వెంకటేశం, సంఘం పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, బీసీ సంక్షేమ సంఘః నాయకుల కొత్త నర్సింహ, గౌరవ అధ్యక్షుడు తాళ్ల కిరణ్, తాళ్ల భాస్కర్, మేడిగ జగదీష్, మాజీ కౌన్సిలర్లు అనిల్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో..

పట్టణంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ కంచనపల్లి అరుణ, పాకాల అశోక్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బిజ్జాల మహేష్, కోశాధికారి జంగాల హనుమంతరావు, మాజీ అధ్యక్షుడు పాలకూర్తి వేణుమాదవ్, ములుగు నాగేంధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో టెలర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మార సంఘమేశ్వర్, గుంటి వెంకటేశ్వర్లు, ఆదిమూలం శంకర్, కొంగరి కనకయ్య, రాపోలు పరమేష్,చ వనమాల దశరథ, బడుగు కృష్ణ, సూర భూమేష్, కొయ్యడ నర్సింహ, కొక్కు సోమేష్, కృష్ణ, వెంకటేశం, రవి, బాలాజీ, యాదగిరి, గణేష్, భాస్కర్ పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

మోత్కూరు : మండలం ముశిపట్ల గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ అమృతరాజు మాట్లాడుతూ బడ్జెట్ కోసం చిట్కాలు, అకౌంట్ ఓపెనింగ్, మైక్రో సేవింగ్, వినియోగదారుల రక్షణ, చట్టాల గురించి మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కౌన్సిలర్లు యుగేంధర్, మహేష్, నగేష్, దామోదర్‌రెడ్డి, మహిళా సంఘాల లీడర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



వలిగొండ : విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న డీఈఓ సత్యనారాయణ



భూదాన్‌పోచంపల్లి: బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

వలిగొండ : విద్యార్థులకు నాణ్యమై భోజనం అందించాలని డీఈఓ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని సంగెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు భోజనం వడ్డించారు. స్టాఫ్ మీటింగ్ నిర్వహించి విద్యార్థుల వి ద్యా ప్రమాణాలు పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు అనంతరం సైన్స్ ఫెస్టీవల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో పధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, రేణుకాకుమారి, జనార్దన్ రెడ్డి, స్వర్ణలత, వెంకట్ రెడ్డి, సతీష్ కుమార్ ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ నవీన్ కుమార్, ఎంపీఓ సలీం అన్నారు. మండలంలోని కాచారం, మాసాయిపేట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వారివెంట పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

బొమ్మలరామారం : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ శ్రీనివాస రావు అన్నారు. మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌ను శుక్రవారం సందర్శించి పాఠశాల పరిసరాలు కిచెన్‌ను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి, ఎంఈఓ రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని అధికారులు తనిఖీ చేశారు. వంకమామిడి స్కూల్‌లో ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, పద్మానగర్‌లో ఎంపీడీఓ భాస్కర్, మార్కండేయనగర్‌లో మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, జగత్‌పల్లిలో ఎంఈఓ ప్రభాకర్, పోచంపల్లి ప్రైమరీ స్కూల్‌లో ఏఓ శైలజ, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డిలు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చే శారు.

మోత్కూరు : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని అధికారులు తనిఖీ చేశారు. దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, కొండగడప ప్రాథమికోన్నత పాఠశాలలో మండల వ్యవసాయ అధికారి వడ్డేమాను కీర్తి, పాలడుగు ప్రాథమికోన్నత పాఠశాలలో ఏఈఓ గోపినాథ్‌లు పరిశీలించారు.

గుండాల : మండలంలోని వస్తాకొండూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కమ్యూనిటీ మొబిలైజేషన్ జిల్లా కోఆర్డినేటర్ పెసర లింగారెడ్డి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూలకంటి నర్సిరెడ్డి, జంపాల రాజు, ఎస్.రవి, ఎండీ.పహీమ్ ఉన్నారు.

ఎండిన పొలాలకు నష్ట పరిహారం చెల్లించాలి



పహిల్వాన్‌పురంలో ఎండిన వరి పొలాలను పరిశీలిస్తున్న సీపీఎం, రైతు సంఘం నాయకులు

భువనగిరి టౌన్, వలిగొండ : సాగు నీరందక ఎండిపోయిన పంటలకు తక్షణమే పరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో వలిగొండ మండలంలోని పులిగిల్ల, కంచనపెల్లి, పహిల్వాన్‌పురం, చిత్తాపురం, టేకులసోమారం గ్రామాల్లో ఎండిన పొలాలను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలంటూ సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. యాసంగి సీజన్‌లో సరిపడా సాగునీరు అందుతుందన్న ఆశతో రైతులు బోరు బావుల కింద వేలాది ఎకరాల్లో వరి సాగు చేశారని పేర్కొన్నారు. కానీ, ఒక్కసారిగా ఎండలు ముదరడంతో బోర్లలో నీటి మట్టాలు పడిపోయి 15 మండలాల పరిధిలోని 40 గ్రామాల్లో మూడు వేల ఎకరాల వరకు వరి చేలు ఎండిపోయినట్లు తెలిపారు. వ్యవసాయ అధికారుల ద్వారా నివేదికలు తెప్పించుకుని ఎకరాకు కనీసం రూ.25 వేలకు తగ్గకుండా పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సీపీఎం నాయకులు సిర్పంగి స్వామి, కందాడి సత్తిరెడ్డి, చీర్క శ్రీశైలంరెడ్డి, వాకిటి వెంకట్‌రెడ్డి, కొండె కిష్టయ్య, మంగ బాలయ్య, బందారపు ధనంజయ, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

భువనగిరి : మండంలోని వడపర్తి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ పలువురు గ్రామస్తులు శుక్రవారం ఎంపీడీఓ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో నల్ల కుమార్, గోపాల్, రమేష్, నర్సింహ్మ,బిక్షపతి, నవీన్ అంజయ్య ఉన్నారు.

వసతులు కల్పించాలని..

భువనగిరిటౌన్ : రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని మసీద్‌ల వద్ద మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు లయిక్ అహ్మద్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రామలింగంకు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు మన్సూర్, జబ్బార్, అజీమ్ ఖాన్, సల్మాన్ ఖాన్ పాల్గొన్నారు.

రజక సొసైటీ సభ్యత్వ నమోదు

రామన్నపేట : మండలంలోని ఎన్నారం, కక్కిరేణి, మునిపంపుల గ్రామాల్లో శుక్రవారం రజక సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రజకులకు సొసైటీ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెబోయిన వెంకటేష్, స్వామి, రమేష్, ఉప్పలయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్, శంకర్, రవీందర్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ

ఆలేరురూరల్ : ఆలేరు మండంలం మందనపల్లి గ్రామంలో ఐసీఎమ్ సంస్థ సహకారంతో ది లివింగ్ బ్రెడ్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఆరుగురు దివ్యాంగులకు వీల్ చైర్స్ అందజేశారు. కార్యక్రమంలో దిలివింగ్ బ్రెడ్‌సంస్థ, సైట్ ఇండియా సైట్ డైరెక్టర్ అభిలాష కర్నాటి, సంస్థ నిర్వాహకులు పుప్పల ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

మోటకొండూర్: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల, ఎస్సీ బాలుర వసతి గృహం, బాలుర అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లలో శుక్రవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యులు విజయ్, శ్రావణి, హారిక, పార్వతమ్మ, నర్సింహ తదితరులు ఉన్నారు.

తుక్కాపురంలో శాంతి పూజ

భువనగిరి : మండలంలోని తుక్కాపురం గ్రామంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం శాంతి పూజ నిర్వహించారు. గ్రామంలోని పాత శ్మశాన వాటికిలో గల సమాదులను కూల్చివేయడం వల్ల గ్రామానికి దోషం జరగకుండా శాంతి పూజ చేయించినట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో జనగాం పాండు, నల్లమాస సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేశం, మాజీ సర్పంచ్ పద్మ,పుట్ట వీరేశం ఉన్నారు.

త్రిఫ్ట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : త్రిఫ్ట పథకాన్ని సద్వి నియోగం చేసుకోవాలని చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు అన్నారు. పట్టణ కేంద్రంలో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్ర వా రం చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిఫ్ట్ పథకంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు మంగళపల్లి శ్రీహరి, మెరుగు శశికళ, సీత సత్యనారాయణ, పాపయ్య, ఆడెపు అంజనేయులు, చింతకింది దామోదర్, బోడ దయానంద్, భారత భూషణ్, బొమ్మ హరిశంకర్, గణేశ్, రుద్ర సూర్యప్రకాశ్, వేణు, శ్యామ్‌సుందర్, శివరాజ్, భాస్కర్ పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ సాయి రాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతదిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సింగనబోయిన మల్లేశం, ప్రిన్సిపల్ నిలిగొండ వెంకటరాజు, వైస్ ప్రిన్సిపల్ గోద సంపత్ కుమార్, అధ్యాపకులు గాజుల వెంకటేశం, బండి మల్లేశం, గీత, సంతోష్ పాల్గొన్నారు.

చెరువు కట్ట పరిశీలన

భువనగిరి : మండలంలోని నందనం గ్రామంలోని చెరువు కట్టను శుక్రవారం సీపీఎం నాయకులు పరిశీలించారు. చెరువు కట్టపై పెరిగిన కంప చెట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, యాదగిరి, సిద్దురాజు, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.